షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 321 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 10 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 321 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 10 October 2024 PAGES : 8 PRICE : 5/-

# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్

- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
- మరో 24గంటల్లో కమిషన్ ఏర్పాటు
- సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై కొన్ని రోజులుగా కాంగ్రెస్ సర్కార్ కసరత్తు
- ఆ కమిషన్ నివేదిక వచ్చాకే ఉద్యోగ నోటిఫికేషన్లు: సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఈ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం
- నిర్ణీత గడువులోగా నివేదికను సమర్పించాలని ఏకసభ్య కమిషన్‌కు సూచన



హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చాకే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించారు. 24 గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఏకసభ్య కమిషన్ నిర్ణీత గడువులోగా నివేదికను సమర్పించాలని సూచించారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు - మిగతా3లో



## దేశాన్ని కులాల వారీగా కాంగ్రెస్ విభజిస్తోంది

- ప్రధాని మోదీ ఘాటు వ్యాఖ్యలు..
- హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోంది
- 'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే' అనే సనాతన భావాన్ని విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు
- హిందూ సమాజాన్ని విభజించి తమ గెలుపు ఫార్ములాగా మార్చుకోవడమే కాంగ్రెస్ రాజకీయ ఎజెండా

## హర్యానా ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మలేదు

- ఇప్పటికైనా రాహుల్ బుద్ధి తెచ్చుకోవాలి
- మోదీ మమ్మల్ని బెదిరించేందుకు ప్రయత్నించాడు
- మా చెల్లిలిని జైల్లో పెట్టారు. అయిన సరే మేము తల వంచలేదు
- ఇచ్చిన హామీల అమలుకు పైసల్లేవంట..
- కానీ మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట..
- రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్

కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. హర్యానాలో ఏడు గ్యారంటీలంటూ మోసం చేయబోయరు. కానీ కాంగ్రెస్ మోసాలను గుర్తుపట్టి వాళ్లు ఆ పార్టీకి సరైన బుద్ధి చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలి. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. లేదంటే మీకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పటం ఖాయం. రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఇప్పుడు కేసీఆర్ అధికారంలో లేరన్న బాధలో ఉన్నారు. పేదల కోసం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఉన్నంత వరకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదు. సెక్యులరిజాన్ని కొనసాగిస్తాం. మనిషి మనిషిగా చూస్తూ భవిష్యత్‌లోనూ - మిగతా3లో

## త్వరలోనే అందరికి రుణమాఫీ చేస్తాం




- గత సీజన్లో సైతం ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశారు
- సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తున్నది
- మిల్లర్లు సన్న బియ్యంతో పాటు, దొడ్డు రకానికి సైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలి
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం

- గరీబ్ కల్యాణ్ యోజనలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీకి కేంద్ర కేబినెట్ ఆమోదం
- దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పీఎం పోషన్ కార్యక్రమానికి శ్రీకారం
- ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.17,082కోట్లు ఖర్చు
- కేంద్ర కేబినెట్ లోథాల్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి ఆమోదం

# కీలక పరిణామం



- సీఎం రేవంత్‌తో మల్లారెడ్డి భేటీ
- తన మనమరాలి పెళ్లి ఉందని చెబుతున్నారు
- పెళ్లి పత్రిక ఇచ్చేందుకు రేవంత్ ఇంటికి వచ్చానని స్పష్టం
- ఒకానొక సమయంలో మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారని వార్తలు గుప్పుమన్నాయి.
- ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి రావడం రాజకీయంగా ప్రాధాన్యం

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిన్న, మొన్నటి వరకు ఉప్పు నిప్పుగా ఉన్న సీఎం రేవంత్, మాజీమంత్రి మల్లారెడ్డి ఈ రోజు సమావేశం అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి వచ్చారు. తన మనమరాలి పెళ్లి ఉందని చెబుతున్నారు. పెళ్లి పత్రిక ఇచ్చేందుకు రేవంత్ ఇంటికి వచ్చానని స్పష్టం చేశారు. అంతే తప్ప ఇతర కారణం ఏదీ లేదని తేల్చి చెప్పారు. గతంలో వీరిద్దరూ తెలుగుదేశం పార్టీలో కలిసి పనిచేశారు. ముందుగా మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరగా తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఆ సమయంలో భూ ఆక్రమణల గురించి ఇద్దరి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఆ తర్వాత పరిస్థితులు మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్ రెడ్డి సీఎం పదవి చేపట్టారు. దాంతో మల్లారెడ్డి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఒకానొక సమయంలో మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారని వార్తలు గుప్పుమన్నాయి. - మిగతా3లో



## ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ సరికాదు

- రేవంత్ రెడ్డిపై మందకృష్ణ మాదిగ ఫైర్
- సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రిక ఎలా చేపడుతారు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయడానికే మాలలతో కుమ్మక్కై మాదిగలను మోసం చేస్తున్నారు

హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ భవనం నుంచి - మిగతా3లో

## కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది

- ఢిల్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : ఆప్
- హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్
- ఈ అనూహ్య ఫలితాలతో ఆ పార్టీలో అంతర్మథనం మొదలైంది.
- తన భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు



## ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా

# మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

బెజ్జంకి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

**షణ్ముఖ వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబరు 09:** ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కరీంనగర్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్ల జెండాలతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్ధాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నాం. ఆగష్టు 1 వ తేదీన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించింది. అయితే ఈ తీర్పు వచ్చిన అర్థ గంటలోనే అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూన్నాం,దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది, ఇప్పటికీ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా గత రెండు నెలలుగా విద్యారంగానికి సంబంధించి జరిగిన అన్ని కోర్సుల అడ్మిషన్లలో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. అలాగే మరో వైపు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరిచిపోయి డీఎస్సీ ద్వారా



11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారు. ఎంతో కాలం ఎస్సీ వర్గీకరణ కోసం వేచి చూసి , సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువస్తారని నమ్మకంతో ఈ డీఎస్సీ ఉద్యోగాల మీద ఎంతో ఆశ పెట్టుకొని ఎదురుచూసిన మాదిగ నిరుద్యోగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా మోసం చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ అవుతున్న 11 వేల టీచర్ నియామకాల్లో మాదిగలకు భారీ నష్టం జరుగుతున్నది. ఇవే కాదు డిసెంబర్ లోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా లక్ష ఉద్యోగాలు భర్తీ అయితే మాదిగ జాతికి తీరని నష్టం జరుగుతుంది. ఇప్పటికే ఉద్యోగాలు లేక ఎంతో వెనుకబడిపోయాం.మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అన్యాయం చేయడం సరైంది కాదు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వేగవంతంగా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని కోరుతున్నాం. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని కోరుతున్నాం. ఏ ఉద్యోగ నియామకాలైన ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తరువాతనే చేపట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.
ఈ కార్యక్రమంలో బోయిని కొమురయ్య మాదిగ కనకం అంజిబాబుమాదిగ రెనుకుంట్ల సాగర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ మహిళా కాంగ్రెస్

# ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఆదేశాలతో

తీరొక్క పూలతో బతుకమ్మల అలంకరణ

ఆడి-పాడిన మహిళా కాంగ్రెస్ నేతలు

**షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబరు 09:** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా భావించే తెలంగాణ ఆడబిడ్డలు జరుపుకునే బతుకమ్మ పండుగ ను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ పూల జాతరకు కాంగ్రెస్ పార్టీ మహిళలు పెద్దఎత్తున వచ్చి ఆట పాటలతో సంబరాలు జరుపుకోవడం జరిగింది, అత్యంత వైభవంగా జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు ఆకట్టుకున్నాయి. ఈ సంబరంలో పాల్గొన్న మహిళలకు బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఆలేటి సుశీల గాజులు పూలు పండ్లు పంపిణీ చేశారు. మహిళల కొలాటాలతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పండుగ వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి శివ-రేణుకా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొడం



రజిత మహిళా విభాగం నాయకురాలు పుల్ల రాధ కడారి తిరుమల మల్లీశ్వరి మంద మంజుల చిదిరాల సునిత సొల్లు సునిత యండి కరీమా తోట స్వప్న రజిత స్వరూప రిబ్కా హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లు బాబు సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు ఉప్పరి శ్రీనివాస్ పటేల్ తాళ్ళపెల్లి రమేష్, ఎర్ర రవీందర్ గంట కిరణ్ రెడ్డి యండి షాధిక్ యండి రియాజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యధావిధిగా పూర్వ వీఆర్వో లను రెవెన్యూశాఖ లోకి తీసుకోవాలి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబర్ 9:** పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖలోకి యధావిధిగా తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్హతలు అనుభవాన్ని ప్రామాణికంగా తీసుకోకుండా ఎలాంటి నిబంధనలకు తావు లేకుండా అందరిని యధావిధిగా రెవెన్యూ శాఖలో కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 10569రెవెన్యూ గ్రామాలు ఉండగా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు 5567మంది ఉన్నారని వీరందరూ పూర్తి అనుభవంతో రెవెన్యూ శాఖలో పని చేస్తున్నారని గుర్తు చేశారు. కావున పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను యధావిధిగా ఆ శాఖలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అజ్మత్ పాషా ఆకుల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దొంగలున్నారు తస్మాత్ జాగ్రత్త..

దసరా కు సొంతూళ్లకు వెళ్లే వారికి పోలీసుల టిప్స్ ఇవే..!

ఈ జాగ్రత్తలు మీకోసమే మర్చిపోయారో మొత్తం ఊడ్చేస్తారు..!

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 09:** రాష్ట్రంలో దసరా ఉత్సవాలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో చాలా మంది తమ ఫ్యామిలీలతో పాటు నగరం నుంచి స్వగ్రామాలకు ప్రయాణమవుతుంటారు. దీనినే ఆసరాగా తీసుకుని కొంతమంది గజదొంగ లు రెచ్చిపోతుంటారు. తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని దోపిడీల పర్వం సాగిస్తుంటారు.ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ పోలీసులు చోరీల నివారణకు కొన్ని జాగ్రత్తలు సూచిస్తున్నారు.



- పట్టణం నుంచి మీ స్వగ్రామానికి వెళ్లేటప్పుడు విలువైన బంగారు, వెండి వస్తువులు, నగదు ఇంట్లో ఉంచవద్దు. వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకు లాకర్ లలో భద్రపరచడమే ఉత్తమం. ఇంట్లో అయితే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి...
- మీ ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ లేదా సెంట్రల్ లాక్ సిస్టమ్ ను అమర్చుకోవాలి. ఇంట్లో లేనప్పుడు పాల ప్యాకెట్లు పత్రికలు తలుపు ముందు జమవ్వకుండా చూడాలి. ఇంటి బయట, లోపల కొన్ని లైట్లు ఆన్ లో ఉంచుకోవాలి..
- వాహనాలను కచ్చితంగా ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి. ద్విచక్ర వాహనాల(బైక్, సైకిళ్లు) చక్రాలకు ప్రత్యేక లాక్ వేయాలి.బీరువా, లాకర్ తాళాలను రహస్య ప్రదేశంలో మాత్రమే దాచాలి..
- ఇంట్లోని సీసీ కెమెరాలు ను ఎప్పటికప్పుడు సెల్ ఫోన్ ద్వారా గమనిస్తూ ఉండాలి. ఊరు విహార యాత్రలకు వెళ్లే విషయం సామాజిక మాధ్యమాల్లో ఫేస్బుక్ ఎక్స్, ఇన్ స్టాగ్రామ్ పంచుకోవద్దు..
- కాలనీ సంఘాలు అపార్టుమెంట్ల లో ఉన్న వారైతే కచ్చితంగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలి. కాలనీల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం..
- ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారమివ్వాలి..
- చోరీలకు ముందు దొంగలు కచ్చితంగా రెక్కీ నిర్వహిస్తుంటారు. పగటిపూట వేర్వేరు కారణాలతో వచ్చి కాలనీల్లో రెక్కి చేసి రాత్రి దొంగిలిస్తుంటారు.
- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్చేసి వెంటనే సమాచారమివ్వాలి.
- కాలనీల్లో దొంగతనాలు అరికట్టేందుకు డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ నెంబరు కు సమాచారం ఇవ్వాలి..

## మృతుని కుటుంబానికి భీమా నగదు అందజేత



**షణ్ముఖ వెలుగు తిమ్మాపూర్ ప్రతినిధి అక్టోబరు 09:** శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం అలుగునూరు సంఘం సభ్యుడు మాజీ అధ్యక్షుడు జాప శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి నామినీ జప సంధ్యారాణి కి మరణ సహాయం మూడు వేలు అభయ నిధి విపత్ సహాయం పది వేలు సామూహిక నిధి క్లైమ్ ఒకటి ముప్పై వేలు సామూహిక నిధి రెండు క్లెయిమ్ ముప్పై వేలు నియమిత పొదుపులు పధ్నాలుగు వేల ఆరు వందలు బోనస్ ఐదు వేల రెండు వందల ముప్పై రెండు వడ్డీ ఏడు వందల ఇరవై ఒకటి మొత్తం తొంభై మూడు వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు వారి నామినికి సంఘం అధ్యక్షులు సిరిసిల్ల అంజయ్య సంఘం ఉపాధ్యక్షులు చల్ల లక్ష్మణ్ పాలకవర్గం గుడిపాటి లక్ష్మారెడ్డి చిందం చంద్రయ్య సింగం రమేష్ జాప దేవేందర్ రెడ్డి తమ్మనవేని ఓదెలు చౌదరి పరశు రాములు చల్ల శ్రీనివాస్ అగునూరి నరేష్ కుమార్ గంజి సంజీవ్ చిందం మల్లేశం సంఘం అకౌంటెంట్ అనుమాండ్ల ప్రవీణ్ సమక్షంలో సంఘం అధ్యక్షులు అందజేశారు

## జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడా జ్యోతి



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబరు 09:** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్ లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడా జ్యోతి ర్యాలీ బుధవారం కరీంనగర్ కు చేరుకుంది. క్రీడా జ్యోతి ర్యాలీ కి కమాన్ వద్ద కలెక్టర్ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సీపీ అభిషేక్ మహంతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ నగరపాలిక కమిషనర్ చాహత్ భాజ్ పేయి యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య లక్ష్యమని అన్నారు. అలుగునూర్ చౌరస్తా నుండి కమాన్ మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు అట్టహాసంగా సుమారు 800 మంది క్రీడా అభిమానులతో క్రీడా జ్యోతి ర్యాలీ కమాన్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు సాగింది.
ఈ కార్యక్రమంలో డీ ఆర్వో పవన్ కుమార్ ఆర్డిఓ మహేశ్వర్ జిల్లా ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా అవగాహన సదస్సు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి అక్టోబరు 09:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యం తో మహాదేవ్ పూర్ బ్రాంచి పరిధిలోని కుదురు పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఉన్న పథకాలు రుణాలు ప్రమాద బీమా పథకాల గురించి ఎం వి రూరల్ ఫోక ఆర్గనైజేషన్ కళా జాతా బృందం పాటల మ్యాజిక్ షో ద్వారా గ్రామ ప్రజలకు చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి. లక్ష్మారెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అభ్యర్థి కోట లక్ష్మి సమ్మయ్య సిఐ ఎఫ్ ల్ బాలకృష్ణ బ్యాంక్ సిబ్బంది గ్రామ ప్రజలు కళా జాతా బృందం వెంకటేష్ మెజీషియన్ కరణ్ డోలు కళాకారుడు తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి కి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

... సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 09:** తుంగతుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

## శ్రీరాముల కనకయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం చిర్ర గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల కనకయ్య బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మృతుడి పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అడ్డ గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందనాద్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు చిర్రగూడూరు మాజీ సర్పంచ్ ఖమ్మం పాటి పరమేశ్ మాజీ ఎంపిటిసి కన్నె బోయిన ఎలెందర్ యాదవ్ పోగుల నర్సిరెడ్డి మెట్టు భాస్కర్ రెడ్డి చిర్రగూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాముల నరసింహా బంధు మిత్రులు కుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్..

**-మొదటిపేజీ తరువాయి**

ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలంటూ అధికారులను సీఎం ఆదేశించారు. ఆ కమిషన్ 60రోజుల్లో నివేదిక ఇచ్చేలా చూడాలంటూ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నివేదిక వచ్చిన తర్వాత మాత్రమే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు కొత్త నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. వర్గీకరణనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకోనున్నట్లు రేవంత్ చెప్పారు. మరో 24గంటల్లో కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై కొన్ని రోజులుగా కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తోంది. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయగా.. పలు అంశాలపై చర్చించిన సబ్ కమిటీ సభ్యులు ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు సమావేశమై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. నాలుగుసార్లు సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ చివరకు ఏకసభ్య కమిషన్‌ను



నియమించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఈరోజు రేవంత్ రెడ్డి, కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి... ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మరోవైపు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను ఇవాళ(బుధవారం) హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ ఆధ్వర్యంలో ఇవాళ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. అయితే ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. మందకృష్ణ మాదిగతోపాటు పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను ఖాకీలు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట, ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకూ నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు సీఎం రేవంత్ రెడ్డి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.

గత ఆగస్టులో ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 3, 2023న మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనరసింహ నేతృత్వంలో ఢిల్లీకి పంపి, సుప్రీం కోర్టులో బలమైన వాదనల్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వినిపించిందని అప్పట్లో అసెంబ్లీలో తెలిపారు. అవసరమైతే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ చేయడానికి అవసరమైతే ఆర్డినెన్స్ తెచ్చి రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు. కానీ అలాంటి ప్రయత్నం చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంతో మందకృష్ణ మండిపడుతున్నారు. ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో మార్పులు చేస్తే కోర్టు సమస్యలు వస్తాయని అందుకే.. ఆర్డినెన్స్ లాంటి వాటి జోలికి వెళ్లకుండా ముందుగా వన్ మెన్ కమిషన్ వేసి.. గడువులోకగా నివేదిక వచ్చేలా చేసి.. ఆ తర్వాతనే నోటిఫికేషన్లు ఇస్తామని రేవంత్ ప్రకటించారు. మందకృష్ణ ఈ విషయంలో శాంతిస్తారో లేదో చూడాల్సి ఉంది.

## గ్రూప్-1 అభ్యర్థులకు గుడ్ న్యూస్.. ఆ రోజు నుంచే హాల్ టికెట్లు..




**హైదరాబాద్:** గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుభవార్త చెప్పింది. ఈనెల 14న అభ్యర్థులు టీజీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోచ్చని తెలిపింది. మెయిన్స్ పరీక్షల కోసం ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నట్లు తెలుపుతూ టీజీఎస్‌పీఎస్సీ ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది. గ్రూప్-1 ఫైనల్ పరీక్షలు ఈనెల 21నుంచి 27వరకూ జరగనున్న నేపథ్యంలో ప్రకటన వెలువరిం చింది. ఏడు రోజులపాటు జరిగే పరీక్షలు రోజూ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకూ జరగనున్నాయి. అయితే పరీక్ష హాల్‌లోకి మధ్యాహ్నం 12.30 గంటల నుంచే అభ్యర్థులను అనుమతిం చనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కు మొత్తం 31,382 మంది అర్హత సాధించగా వారంతా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. జూన్ 9, 2024న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలకు మొత్తం 3.02లక్షల మంది హాజరుకాగా.. ఫైనల్ పరీక్షలకు 31,382మంది ఎంపికయ్యారు. మెయిన్స్ పరీక్షలు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో జరగనున్నాయి. అలాగే జనరల్ ఇంగ్లీష్ పేపర్ మినహా మిగిలినవన్నీ అభ్యర్థులు తాము ఎంచుకున్న భాషలోనే రాస్తారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం ఆరు పేపర్లు ఉండనున్నాయి.

## తెలంగాణలో మూడురోజులు ఉరుములతో కూడిన వానలు.. హెచ్చరించిన ఐఎండీ



తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలుప డుతాయని చెప్పింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్త గూడెం, ఖమ్మం, సూర్యాపేట, సిద్దిపేట, నల్గొండ, రం గారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురిసేందుకు అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అలాగే, శుక్రవారం ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని హెచ్చరించింది.

# కీలక పరిణామం..

**-మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ పార్టీలో మల్లారెడ్డి చేరికను రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని మల్లారెడ్డి అనుచరులు ఆరోపించారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.



**ఆక్రమణలు**

భూములను ఆక్రమించి కాలేజీలు నిర్మించారని మల్లారెడ్డిపై గతంలో రేవంత్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఆ వ్యాఖ్యలపై ఇద్దరు నేతల మధ్య సవాళ్ల పర్వం కొనసాగింది. ఓ సందర్భంలో మల్లారెడ్డి తొడగొట్టి ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేయాలని పరస్పరం డిమాండ్ చేసుకున్నారు. మంత్రి పదవికి రాజీనామా చేయాలని రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు ఆ సమయంలో డిమాండ్ చేశారు. ఎన్నికలు జరిగిన తర్వాత పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టడంతో మల్లారెడ్డి మింగలేక కక్కలేక ఇబ్బంది పడ్డారు.

**కూల్చివేత.. కేసులు**

మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన కాలేజీ భవనాలను అధికారులు కూల్చివేశారు. కుత్బుల్లాపూర్‌లో గల దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీ కాలేజీ భవనాలను నేల మట్టం చేశారు. చిన్న దామర చెరువు ప్రాంతంలో కబ్జా చేసి అక్రమంగా నిర్మించారని ఫిర్యాదు రావడంతో చర్యలు తీసుకున్నారు. అంతకుముందు ఓ భూ వ్యవహారంలో మల్లారెడ్డిపై కేసు నమోదైంది. 47 ఎకరాల భూమిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు ఫైల్ చేశారు. ఇటు కేసులు, అటు కాలేజీల కూల్చివేత మల్లారెడ్డి ఉక్కిరి బిక్కిరి అయ్యారు.

**టీడీపీ.. కాంగ్రెస్..?**

మల్లారెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. వేరే పార్టీలోకి వెళతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబును కలువడంతో తెలుగుదేశం పార్టీలో చేరతారనే వార్తలు గుప్పుమన్నాయి. తెలంగాణ టీడీపీ అధ్యక్ష పదవి చేపడతారనే ఊహాగానాలు వినిపించాయి. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు మల్లారెడ్డి ప్రత్యక్షం అయ్యారు. దాంతో ఏం జరుగుతుందనే చర్చకు దారితీసింది. సీఎం రేవంత్ రెడ్డిని మల్లారెడ్డి ఎందుకు కలిశారు..? నిజంగా పెళ్లికి ఆహ్వానించారా..? లేదంటే రాజకీయాలు మాట్లాడారా..? కాంగ్రెస్ పార్టీలో చేరతారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# టీడీపీ పూర్వ వైభవం సాధ్యమేనా



**హైదరాబాద్ :** అదొక సుధీర్ఘ రాజకీయ చరిత్ర గల పార్టీ. ఆ పార్టీ ఏర్పాటు చేసింది తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ఉన్న సమయంలో ఆ పార్టీకి ఎదురు లేదు.. తిరుగు లేదు. కానీ విభజన అనంతరం ఏపీలో ఆ పార్టీ ప్లేస్ పదిలంగానే ఉంది. ప్రస్తుతం అధికారంలో కూడా ఉంది. ఆ పార్టీ ఏదో కాదు టీడీపీనేగత ఎన్నికల్లో కూటమి జనసేన, బీజేపీతో కలిసిన టీడీపీ ఎన్నడూ లేనంతగా ప్రజాదరణతో గెలిచి, ప్రపంచాన్ని ఏపీ వైపు చూసేలా చేసింది. ఏపీలో బలంగా ఉన్న ఈ పార్టీ.. తెలంగాణలో అంత ప్రభావం చూపలేని పరిస్థితి. ఇప్పుడు మళ్ళీ తన పాగా వేయాలని టీడీపీ అధినేత , సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నది పొలిటికల్ టాక్.ఏపీలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీగా టీడీపీని చెప్పవచ్చు. కూటమిగా ఏర్పడి విజయాన్ని అందుకున్నా.. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఏపీలో పట్టు ఉంది కానీ.. తెలంగాణలో పార్టీ ఉనికి అంతగా లేదన్నది టీడీపీ నేతల అభిప్రాయం. తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో ఏపీ వైపుకు మళ్లిన టీడీపీ, చిన్నగా తెలంగాణలో కూడా తన పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు పెద్ద ప్లాన్ వేసినట్లు పొలిటికల్ ఎనలిస్టుల విశ్లేషణ.ఉమ్మడి రాష్ట్రం సమయంలో టీడీపీకి తెలంగాణలో కూడా పట్టు ఉండేది. తెలంగాణ వాదం రావడం, ఇప్పటి బీఆర్ఎస్ అప్పుడు టీఆర్ఎస్ తెలంగాణ వాదాన్ని గట్టిగా వినిపించడం, కేంద్రంలో అధికారంలో గల కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం చకచకా సాగాయి. ఆ తరుణంలో నాటి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పగ్గాలు చేపట్టింది. ఇక ఉమ్మడి రాష్ట్ర సీఎంగా గల చంద్రబాబు తన మకాం ఏపీకి మార్చేశారు.ఇటువంటి పరిస్థితుల్లో టీడీపీ నుండి టీఆర్ఎస్ లోకి వలసలు సాగాయి. ఇక టీడీపీ పుంజుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఏపీలో అధికార పగ్గాలు తన చేతిలో గల చంద్రబాబు.. తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవాన్ని కోరుకుంటున్నారని ఇటీవల కలిసిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. అంతేకాదు తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారుఇదే ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ హాట్ టాపిక్. టీడీపీ తెలంగాణలో పుంజుకోవాలంటే.. ఏదో ఒక పార్టీ నుండి నాయకుల వలసలు సాగాల్సిందే. అయితే గతంలో టీడీపీ నుండి ఎక్కువగా వలసలు సాగింది ఇప్పటి బీఆర్ఎస్ లోకి. ఇప్పుడు టీడీపీలోకి వెళుతున్నట్లు ప్రకటించిన తీగల కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి వస్తున్న వారే.అందుకే టీడీపీలోకి ఎక్కువగా బీఆర్ఎస్ నేతల వలసల పర్వం సాగుతుందని రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఏదిఏమైనా టీడీపీ తెలంగాణ పట్టు కోసం ప్రయత్నిస్తే.. ఏ పార్టీ నుండి వలసలు సాగుతాయో.. అసలు టీడీపీ పూర్వ వైభవం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమేనా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

## హర్యానా ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మలేదు..

**-మొదటిపేజీ తరువాయి**



అదే తరహా రాజకీయం చేస్తామని కేటీఆర్ తెలిపారు. మోదీ మమ్మల్ని బెదిరించేందుకు ప్రయత్నించాడు. మా చెల్లిలిని జైల్లో పెట్టారు. అయిన సరే మేము తల వంచలేదు. మోడీతోనే పోరాటం చేశాం. అదే పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుంది. పేదలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుంది. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అక్రమంగా భూములు గుంజుకోవద్దంటూ మా పార్టీ నేత పట్నం నరేందర్ రెడ్డి ధర్నా చేస్తే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారు. అక్కడ రైతుల మీద లాఠీ ఛార్జి చేశారు. ముఖ్యమంత్రి నీ కొడంగల్ నియోజకవర్గంలోనే ప్రజలను ఒప్పించకపోతే రాష్ట్రాన్ని ఎట్ల నడిపిస్తావ్? ప్రజల భయాలను, అనుమానాలను నివృత్తి చేసి వాళ్లను ఒప్పించాలి. ఎన్నో రోజులు పోలీసులను పెట్టుకొని ఇలాంటి అరాచకాలు మీరు జరపలేరు. ప్రజాభిప్రాయం మేరకే వాళ్లను ఒప్పించి, మెప్పించి ఏ పరిశ్రమ అయిన పెట్టాలి. మా పార్టీ నేత నరేందర్ రెడ్డితో సహా మీరు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ఇచ్చిన హామీల అమలుకు పైసల్లేవంట..**

కానీ మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పోగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేడు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు.

సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ సరికాదు..

**-మొదటిపేజీ తరువాయి**

ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహాం వద్దకు బయల్దేరిన మందకృష్ణ మాదిగను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు అడ్డుకున్నా తమ ర్యాలీని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయ నియామక పత్రాలు ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రిక ఎలా చేపడుతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయడానికే మాలలతో కుమ్మక్కై మాదిగలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు, మాదిగల వాటా తేలే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు జరపొద్దని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. పోలీసులు అడ్డుకున్నా ర్యాలీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## త్వరలోనే అందరికి రుణమాఫీ చేస్తాం



**హైదరాబాద్ :** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం అమ్మిన డబ్బులు మూడు రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రం లోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో గత సీజన్లో సైతం ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశారని గుర్తు చేశారు. వానకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బం దులు ఏర్పడిన లేదా చెల్లింపులు ఆలస్యమైన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు ఫోన్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రత్యే కించి సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని పేర్కొన్నారు. గ్రేడ్ -ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయల మద్దతు ధర, సాధారణ రకానికి 2320 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. మిల్లర్లు సన్న బియ్యంతో పాటు, దొడ్డు రకానికి సైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలని సూచించారు. రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణాలను వారం పది రోజుల్లో రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

## ఛెరువుల లెక్కలు తేల్చే పనిలో హైడ్రా...

**హైదరాబాద్ :** కబ్జాలకు గురైన చెరువులను గుర్తించేందుకు హైడ్రా భారీ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం వివిధ ప్రభుత్వం సంస్థల సహకారం తీసుకోవాలని నిర్ణయించింది. సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయానికి వెళ్లిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. దశాబ్దాల క్రితం నాటి మ్యాప్‌లను పరిశీలించారు. అందులోని చెరువులు, నాలాల ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా ఉందనే అంశంపై సమీక్షించారు.గొలుసు కట్టు చెరువులకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ మహానగరంలో అసలు ఎన్ని చెరువులుండేవి?. ఇప్పుడు ఎన్ని ఉన్నాయనే లెక్కలు తేల్చేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి హైడ్రా పని చేస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో చెరువులను గుర్తించేందుకు సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలో హైడ్రా అధికారులు సమీక్ష చేపట్టారు. సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయానికి మంగళవారం హైడ్రా అధికారుల బృందంతో వెళ్లారు కమిషనర్ రంగనాథ్.సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.

## ఘనంగా కుంకుమార్చన
## పూజలు నిర్వహించిన పద్మశాలి మహిళలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 09:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక గాంధీ రోడ్ లో గల శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో బుధవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో భవాని దీక్షా పరులు పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సంఘం ప్రముఖులు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## పువ్వులను పూజించడం తెలంగాణ
## గొప్ప సంస్కృతి- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 09:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆడపడుచుల ఆట పాటలు కోలాటాల తో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారు. పువ్వుల నే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక్క తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో కలిసి పండగ జరుపుకున్నారు.

## సాయి శ్రీనివాస్ హాస్పిటల్
## ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరిన డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 09:** మెట్ పల్లి పట్టణంలో సాయి శ్రీనివాస హాస్పిటల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు సికింద్రాబాద్ లోని ప్రముఖ యశోద హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు అంకాలజీ మెదడు నరాల ఎముకల రుమటాలజీ వైద్యులు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అందుబాటులో ఉంటారని మెట్ పల్లి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాయి శ్రీనివాస హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ మేనేజర్ ఆవుట్ల లక్ష్మణ్ తెలిపారు

## జనం టీవీ తెలుగు
## ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

... సంబురాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జనం టీవీ శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో తెలంగాణ భాషోద్యమ సమితి కన్వీనర్ వ్యాఖ్యాత చింతకింది కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ అని కొనియాడారు. బతుకమ్మ పండుగ విశిష్టతను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వివరించారు. ప్రముఖ గాయకులు రచయిత బండిరాజుల శంకర్ స్వీయ రచనలో ఆలపించిన 'బతుకమ్మ ఉయ్యాల' పాటతో ఆహుతులను ప్రత్యేకంగా ఆకర్షించింది. అనంతరం బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితఐలయ్య సీఐ కొండలరావు టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు శ్రీరాముల శ్రీనివాస్ డాక్టర్ కే ప్రభాకర్ సీఐ కొండలరావు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ నీలం పద్మ ఆకవరం మోహన్ రావు కొండరాజు వెంకటేశ్వరరాజు చెక్క వెంకటేష్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సనాతన ధర్మ పరిరక్షణ
# హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 09:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ర్యాలీగా బయలుదేరి కార్గిల్ చౌక్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ర్యాలీగా కొత్త బస్టాండ్ చౌరస్తాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రతి హిందు సనాతన హిందూ ధర్మానికి కట్టుబడి ఉండాలని అంబేద్కర్ సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక ఆర్డీవో ఎన్ ఆనంద్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుకై తలపెట్టిన ఈ భారీ ర్యాలీలో హిందూ బంధువులు సనాతన ధర్మ పరిరక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ శ్రీ విశోఖ తీర్థ స్వామిజీ శ్రీ జగదీశ్వరానంద గిరీ స్వామిజీ లు మాట్లాడుతూ హైందవ సాంప్రదాయాలు హిందూ దేవాలయాలను హిందువులకు అప్పగించాలని దేవాలయాల్లో ఉన్న హుండీ డబ్బులు హిందువులకే చెందాలని హిందూ ధర్మాన్ని కాపాడడానికి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం





కచ్చితంగా ఉందని సనాతన హైందవ ధర్మం పాటించడం ప్రతి హిందువు విద్యుక్త ధర్మమని సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన కర్తవ్యం మన అందరి పైన ఉందని కోరుట్ల పట్టణ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ లు పెండం గణేష్ అలేఖ్య మురళి మోర్తాడు లక్ష్మీనారాయణ
టీటీడీ హిందూ ప్రచారకర్త మంచాల జగన్ కోరుట్ల పట్టణ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మరియు జనసేన జిల్లా సీనియర్ నాయకులు ఉడ్నాల రామారావు హిందూ వాహిని రాష్ట్ర సభ్యులు గట్ల హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు కొండబత్తిని అమర్ నాథ్ హిందు వాహిని కోరుట్ల పట్టణ అధ్యక్షుడు బాలె మహేష్ కుమార్ హిందూ వాహిని జిల్లా యువ వాహిని కునారపు గణేష్ బిజెపి టౌన్ అధ్యక్షుడు బింగి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చిట్యాల నవీన్ సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్ బిజెపి జిల్లా సభ్యులు సుధ వేణి మహేష్ జన సేన పార్టీ సభ్యులు సాయి కృష్ణ అనిల్ అభినవ్ విజయ్ సురేష్ శశి జగదీష్ సంపత్ సురేష్ హిందూ సంఘాల నాయకులు హిందు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డేగ కాళ్లకు నిఘా నేత్రాలు...
# టెక్నాలజీతో ఎన్ కౌంటర్లు

**రాయ్‌పూర్ :** ఎన్ కౌంటర్ గురించి టాపిక్ వినిపిస్తే చాలు ప్రజల్లో హై అటెన్షన్ వస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ అటెన్షన్ ను పోగేసుకున్న ఎన్ కౌంటర్ ఏదంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది దిశ ఎన్ కౌంటర్. సీపీ సజ్జనార్ ఉన్న సమయంలో ఈ భారీ ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్ కౌంటర్ తో ప్రజల్లో కాస్త భయం వచ్చినా అది కొన్ని రోజులే అని అర్థం అయింది. అత్యాచార కేసులు మాత్రం ఎక్కడ కూడా తగ్గలేదనేది కాదనలేని వాస్తవం. అయితే ప్రస్తుతం మరో డిఫరెంట్ కోణానికి సంబంధించిన ఎన్ కౌంటర్ గురించి తెలుసుకుందాం.మావోయిస్టు ముక్త్ భారత్ సంకల్పంగా బస్తర్‌లో ఎన్‌కౌంటర్ల పర్వం సాగుతున్న విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ దేశంలోనే రెండో పెద్ద ఎన్‌కౌంటర్ గా చెబుతున్నారు. అబూజ్‌మఢ్ అడవుల్లో దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో మావోయిస్టుల క్యాంప్‌పై ఆఖీఉ బలగాలు విరుచుకుపడ్డారు. ఈ భారీ ఎన్‌కౌంటర్ జరగడంతో 31మంది మావోయిస్టులు మరణించారు. గత 8 నెలల్లో 188 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. అయితే మావోయిస్టులకు గట్టి పట్టున్న దండకారణ్యంలో ఈ ఆపరేషన్ కగార్‌కు దారి చూపిందెవరు అనే ప్రశ్న చాలా మందిలో మెదులుతుంది.మావోయిస్టు స్థావరాలను పోలీస్ బలగాలు ఎలా పసిగట్టాయనేది బిగ్ క్వశ్చన్. కూంబింగ్ ఆపరేషన్లు దండకారణ్యంలో మాములుగా జరుగుతుంటాయి. కానీ ఇప్పట్లా ఈ స్థాయి భారీ ఎన్‌కౌంటర్‌కు మాదిరి ఎప్పుడు జరగలేదు. మరి ఈ సారి



జరిగిన ఎన్ కౌంటర్ కు ఎలా సాధ్యమైంది?.. పోలీసు బలగాలు కళ్లతో కాదు డేగ కాళ్లతో దండకారణ్యాన్ని ఎలా జల్లెడపట్టగలిగాయి? డేగ కాళ్లే ఆపరేషన్ కగార్‌కు నిఘా కళ్లయ్యాయా? అని ఆశ్చర్యపోతున్నారు ప్రజలు. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన ఇంత పెద్ద ఎన్‌కౌంటర్‌కు దారి చూపింది రాటుదేలిన గరుడ పక్షులా? అంటున్నారు కొందరు. అయితే కగార్ కా పీఛే ఈగల్ స్క్వాడ్ సీక్రెట్ మిషన్ ఉంద అనే అనుమానా? కూడా వస్తున్నాయట.పాత రోజుల్లో పావురాలతో రాయబేరం పంపేవాళ్లు అనే విషయం తెలిసిందే. ఆ కాన్సెప్ట్‌కు పోలీసులు మరింత పదను పెట్టి గరుడ టీమ్స్‌ను రంగంలోకి దింపారట. నెదర్లాండ్స్ సహా పలు దేశాల్లో మిలటరీ, నిఘా ఆపరేషన్స్‌లో ఈగల్ స్క్వాడ్ ను వాడుతుంటారు. అసాంఘీశ శక్తుల కార్యకలాపాలను పసిగట్టడంలో ఈగల్ స్క్వాడ్ ఎన్నో సత్ఫలితాలను ఇచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయి. డ్రోన్లతో గాలిస్తే యాంటి సోషల్ ఎలిమెంట్స్ అప్రమత్తమయ్యే చాన్స్ ఉంటుంది. అదే గరుడ కాళ్లకు హిడెన్ కెమెరాలను అమర్చి ఎగరేస్తే.. ఇక తిరుగు ఏం ఉంటుంది? విజిలేసినంత ఈజీగా దట్టమైన అడవిలో కూడా ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసు కోవడం చాలా సులభం అవుతుంది కదా. అలా ఆపరేషన్ కగార్‌కు ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ కారణమనేది ఒక వాదన. కానీ ఈ ఈగల్ స్క్వాడ్ ఎత్తుగడను కూడా ఉపయోగించారు అనే టాక్ కూడా ఉంది.అయితే సైనిక స్థావరాలపైన ఎవరైనా డ్రోన్‌లు ఎగరేస్తే వాటిని పసిగట్టి ధ్వంసం చేసేలా తర్ఫీదునిచ్చి ఈగల్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపుతున్నారట. చాలా దేశాల్లో ఈగల్ స్క్వాడ్‌ను బలోపేతం చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తెలంగాణలో కూడా ఈగల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు అధికారులు. నిజామాబాద్, మొయినా బాద్‌లో శిక్షణ ఇచ్చారు కూడా. హోంశాఖ సూచనల మేరకు దండకారణ్యంలో చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో తెలంగాణ ఈగల్ స్క్వాడ్ సేవలను వినియోగించుకున్నారట. గరుడ పక్షి కాళ్లకు అమర్చిన హిడెన్ కెమెరాలు,జీపీఎస్ ట్రాకర్ సాయంతోనే పోలీస్ బలగాలు మావోయిస్టుల స్థావరాలను గుర్తించారని టాక్. మావోయిస్ట్ ముక్ భారత్ సంకల్పంగా కేంద్రం గ్రే హౌండ్స్ తరహాలో .సీఆర్పీఎఫ్ దళాల నుంచి మెరికల్లాంటి జవాన్లను ఎంపిక చేసి కోబ్రా బెటాలియన్లను రూపొందించారట. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, బెంగాల్ మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో జల్లెడ పడుతోన్న కోబ్రా దళాలకు , తెలంగాణ ఈగల్ టీమ్ దిక్సూచిగా మారిందనే సమాచారం కూడా ఉంది.

## ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఫోర్టిఫైడ్ బియ్య పంపిణీ కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. 2028 డిసెంబర్ వరకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేసేందుకు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పీఎంజీకేఏవైలో భాగంగా కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు ఫోర్టిఫైడ్ రైస్‌ని అందించేందుకు చర్యలు చేపట్టింది. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటన మేరకు కేందినెట్ నిర్ణయం తీసుకున్నది. లక్ష్యిత ప్రజాపంపిణీ వ్యవస్థ, ఇతర సంక్షేమ పథకాలు, సమగ్ర శిశు అభివృద్ధి సేవ అంతటా బలవర్థకమైన బియ్యం సరఫరా, దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పీఎం పోషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ 2022లో ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ మార్చి 2024 నాటికి ఇప్పటికే మూడు విడుతలుగా విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.17,082కోట్లు ఖర్చు చేయనున్నది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం.. సాధారణ బియ్యంలో పోషకాలను జోడించి ఫోర్టిఫైడ్ రైస్ తయారు చేస్తారు. ప్రజల ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సూక్ష్మపోషకాలు జోడిస్తారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ లోథాల్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్రవేసింది. రూ.4,406కోట్లతో 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

## విజయోత్సాహంతో మోదీని
## కలిసిన సీఎం నయబ్ సింగ్ సైనీ

**న్యూఢిల్లీ:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారంనాడు కలుసుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ మోదీ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించడంపై ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్ కూడా ఈ సందర్భంగా హాజరయ్యారు. హర్యానాలో బీజేపీ ఘన విజయం మోదీకి దక్కుతుందని, గత పదేళ్లలో ప్రధాని విధానాలు, పథకాలతో పేదలు, యువకులు, మహిళలు ఎంతో లబ్ధి పొందారని ప్రధానితో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సైని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్క వర్గానికి మోదీ పథకాలు అందుతున్నాయని, ఆయన పథకాలు, ఆయన పట్ల ప్రజలకున్న అపారమైన ప్రేమే ఈ విజయానికి కారణమని చెప్పారు. హర్యానా ప్రజలు, పార్టీ కోసం అహరహం కృషి చేసిన కార్యకర్తలను రుణపడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే వాతావరణాన్ని కొందరు సృష్టించారని, అయితే మోదీ నాయకత్వంలో పదేళ్లలో తాము చేసిన పనులే తమను గెలిపిస్తాయనే నాలుగు రోజుల క్రితం తాను చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేయాల్సింది తాను చేశానని, పార్లమెంటరీ బోర్డు, ఎమ్మెల్యేలు తమ నేతలను ఎన్నుకుంటారని, పార్లమెంటరీ బోర్డు తీసుకునే నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటారని చెప్పారు. పరిశీలకులు వస్తారని, ఏమి జరుగుతుందో చూద్దామని మరో ప్రశ్నకు సమాధానంగా సైని చెప్పారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com